క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



ఇంటింటి సర్వేలో పేర్లు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని మండల ఎంఈఓ నీలకంఠం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఎంఈఓ నీలకంఠం పర్యవేక్షించారు. రంగంపేటలో అక్కడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న సర్వేలో ఐదేళ్లు పైబడిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు పేర్ల నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఆంగ్లం మాధ్యమం బోధించడంతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంచంద్రం, శ్రీనివాస్, కృష్ణమూర్తి, నారాయణరెడ్డి, ప్రియాంక, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మేలుజాతి లేగదూడల ప్రదర్శన



కొత్తపేటలో లేగదూడలను ప్రదర్శిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో మేలు జాతిదూడలను తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో లేగదూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ అనంతరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మల్లేశంగౌడ్, సాయిలు, సంగయ్య, అమృతరావు, దత్తు, విఠల్, అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువులో వ్యర్థపదార్థాల పరిశీలన



చిన్నశంకరంపేట(మెదక్): వ్యర్థ పదార్థాలను పరిశీలిస్తున్న రుద్రారం సర్పంచ్ లక్ష్మణ్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం – చందంపేట పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు పరిశ్రమ వ్యర్థపదార్థలను వదిలివెళ్లారు. బుధవారం సాయంత్రం గమనించిన గ్రామస్తులు రుద్రారం గ్రామ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. స్టీల్ అండ్ ఐరన్ పరిశ్రమలోని వ్యర్థపదార్థాలను సంచుల్లో నింపి తీసుకొచ్చి చెరువులో వదిలినట్లు గుర్తించారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ మహేందర్‌గౌడ్‌కు వివరించి వ్యర్థ పదార్థాలను చెరువులో వదిలిన వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరుమోటారును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని నవాబుపేట పంచాయతీ రాంలు తండాలో నీటి ఎద్దడి విషయం జెడ్పీటీసీకి తండా వాసులు విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన సొంత నిధులతో బోరుబావి తవ్వించి బుధవారం మోటారును బిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడ తాగునీటి సమస్యలు రాకుండా తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. తాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సిందోల్ రోడ్డుకు కొత్త కళ!

- సాక్షిలో పలుమార్లు కథనాలు
- ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం పూర్తి

మంత్రి ఆదేశాలు బేఖాతర్



సాక్షిలో వెలువడిన కథనం



పూర్తయిన సిందోల్-టి.లింగంపల్లి రోడ్డు

రేగోడ్(మెదక్): జిల్లాలోని రేగోడ్ మండలం సిందోల్ రోడ్డు పేరు చెబితే తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రలో కూడా తెలియని వారుండరు. ఆ రోడ్డుపై రోజూ ప్రయాణం ఓ నరకంలా ఉండేది. ఇక విద్యార్థులు, రైతుల బాధలు వర్ణనాతీతం. సుమారు ఎనిమిదేళ్లుగా కంకర తేలి, గుంతలు పడిన రోడ్డుపై అరచేతిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించారు. చాలా మంది కింద పడి గాయాల పాలయ్యారు. వర్షం పడితే రాకపోకలు నిలిచిపోయేవి. సిందోల్ రోడ్డు సమస్యపై 'సాక్షి'లో పలుమార్లు కథనాలు వచ్చాయి. సిందోల్ ప్రజలు సైతం ప్రభుత్వానికి విన్నపాలు చేయడం వల్ల ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం పూర్తి అయింది.

2021లో పనులకు శంకుస్థాపన

సాక్షిలో వచ్చిన కథనాలతో పాటు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి హరీశ్‌రావు, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ 22 జూన్, 2021న సిందోల్‌లో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు 25 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశారు.

రెండేళ్లకు పూర్తి

సిందోల్–టిం‌లింగంపల్లి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా పనులు మొదలు కాలేదు. దీంతో 23 జూన్, 2022న మంత్రి ఆదేశాలు బేఖాతర్, అంటూ సాక్షిలో మరో కథనం వెలువడింది. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం, అధికారులు సిందోల్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సిందోల్ రోడ్డుపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఫలితంగా సిందోల్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభించింది. ఎనిమిదేళ్లుగా పడిన నరకానికి కొత్త రోడ్డుతో దూరం అయింది. రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన సాక్షి దినపత్రిక, ప్రభుత్వం, పీఆర్ అధికారులకు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

కృతజ్ఞతలు



సిందోల్ రోడ్డు సమస్యపై పలుమార్లు సాక్షి దినపత్రికలో కథనాలు వచ్చాయి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. సోషల్ మీడియాలో కూడా రోడ్డు గురించి యుద్ధమే జరిగింది. ప్రస్తుతం సిందోల్‌కు నూతన బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. మొత్తానికి అందరి పోరాటం ఫలించింది. ఇందుకు కృషి చేసిన సాక్షి దిన పత్రిక, ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– ముఖీమ్, సిందోల్

సీసీ రోడ్డు ఒక్కటే మిగిలింది

సిందోల్ – టి.లింగంపల్లి బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తయ్యాయి. సిందోల్ దగ్గర 300 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం పనులు ఒక్కటే మిగిలింది. సీసీని కూడా త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం.

– శ్రీనివాస్, పీఆర్ డీఈ

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నాయకులు

నర్సాపూర్: పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి బుధవారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని 10, 11 వార్డుల పరిధిలో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి 30లక్షల రూపాయలు కేటాయించామని చెప్పారు. పనుల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు కుమ్మరి లక్ష్మి, రాజేందర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కమిషనర్ వెంకట్‌గోపాల్, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు శేఖర్, యాదగిరి, భిక్షపతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో బుధవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించామని సర్పంచ్ లక్ష్మిరెడ్డి అన్నారు. రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎన్ఆర్ఈజీసీ నిధులు రూ. 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. పనులలో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా, త్వరలో పూర్తయ్యేలా నిరంతరం పనులను పర్యవేక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హన్మంత్, వార్డు పభ్యులు రామకృష్ణ, లక్ష్మణ్, నాయకులు దుర్గారెడ్డి, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వరిగుంతం గ్రామంలో బుధవారం గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి ముత్యంగారి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు మానసికంగా, శారీరకంగా ఎదిగేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గెలుపు ఓటములను రెండిటిని సమానంగా స్వీకరిస్తూ క్రీడాకారులు పోటీల్లో తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: వడ్డెర ఆత్మగౌరవం భవన సముదాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం రాత్రి టీఎన్జీఓ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వడ్డెర్లకు ప్రభుత్వం ఉప్పల్ బాలాయత్ హైదరాబాద్ నందు ఒక ఎకరం స్థలంలో కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ ఆత్మగౌరవ భవనంలో విద్యార్థి వసతి గృహం, మ్యారేజ్ హాల్, గ్రంథాలయంతో పాటు వసతి గృహాలు నిర్మిస్తామన్నారు. త్వరలోనే భూమిపూజ ఉంటుందని అందులో భాగంగా జిల్లా వారీగా నియోజకవర్గాల నుంచి కమిటీ వేయడం కోసం సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్స్ ఎత్తరి అంతయ్య, ఓర్సు కృష్ణయ్య, బండారు శ్రీరాములు, వరికుప్పల లింగయ్య, దండుల కూశయ్య(నారాయణపేట), పల్లపు మొగిలయ్య, పల్లపు వెంకయ్య, పల్లపు రాములు, జెరిపేటి పుల్లయ్య(అందోల్), దేరంగుల వెంకయ్య, దేరంగుల పుల్లయ్య, దండుల రాజు, వెంకట్, పెంటయ్య, దండుల పుల్లయ్య, జెరిపేటి దుర్గయ్య, ఇద్దగొట్టి నరయ్య, జెరిపేటి పెంటయ్య, మక్కల మల్లేశ్, దేరంగుల పెంటేశ్, అలకుంట శ్రీనివాస్ (జోగిపేట), బోదాసు నగేష్ (పఠాన్ చేరు), దండుగుల దుర్గాసాయిలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ నవనీత

మనోహరాబాద్(తూప్రాన్): మండల సర్వసభ్య సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించడంతో పలుగ్రామాల ప్రజలు, నాయకులు మండి పడుతున్నారు. బుధవారం మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పురం నవనీత అధ్యక్షతన నిర్వహించారు. అయితే ఎజెండా అంశాలను చర్చించకుండా కేవలం సంతకాలకే పరిమితం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కారణంగా పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తొందరగా వెళ్లాల్సిన అవసరం ఏర్పడటంతో అందరు మమ అన్న చందంగా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు కొడిపల్లి బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్ ప్రారంభం



డీఎం రవిచందర్

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 8న మండల కేంద్రం కౌడిపల్లి బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్‌ను మెదక్ డిపో డీఎం రవిచందర్ ప్రారంభిస్తారని కంట్రోలర్ కాలేరు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. బస్‌పాస్ కౌంటర్‌తో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులు ఉచిత బస్‌పాస్‌లు, దివ్యాంగులకు యాభై శాతం రాయితీ బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. దీంతో పాటు నెలకు సంబంధించి సిజనల్ టికెట్‌తో పాటు దూరప్రాంతాలకు రిజర్వేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

శభాష్‌పల్లిలో గ్రామ దేవతలకు పూజలు



బొడ్రాయి ప్రతిష్ఠకు విరాళం అందిస్తున్న రాజిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో బుధవారం గ్రామ దేవతలకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండుగ నిర్వహించారు. అర్చకులు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహోత్సవంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ పార్వతీసత్యం పాల్గొన్నారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి బొడ్రాయి ప్రతిష్ఠకు హాజరై, రూ.21 వేల ఆర్థికసాయం నిర్వాహకులకు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరావు, సుదర్శన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల బీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని కొల్చారం పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ మహ్మద్‌గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుధవారం అజ్జమర్రిలో సాగునీటి దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కలెక్టర్ రాజార్షిషా వస్తున్నారని తెలిసి, రైతులు సమస్యల పరిష్కరానికై వారిని అడ్డుకుంటామని సామాజిక మాధ్యమాల్లో బీజేపీ నాయకులు పోస్ట్ చేయడంతో, సమావేశానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారిని ముందుగానే అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్కని నాగేష్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, వెంకటేశం, అశోక్, దశరథ్‌లు ఉన్నారు.

◆ ఆర్థిక సాయం

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని గుల్పర్తి గ్రామానికి చెందిన యువతి వివాహానికి డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను, ఇతర నాయకులు సత్యం, సిద్ధరాంలు, శ్రీకాంత్, పరశురాములు, కనకరాజు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): పేద కుటుంబాలకు పెళ్లిళ్లకు బీఆర్ఎస్ నాయకుడు బండారి గంగాధర్ బుధవారం ఆర్థికసాయం చేశారు. కౌడిపల్లి మండలంలోని వెంకట్రావ్‌పేట్, శివ్వంపేట మండలం అల్లిపూర్, గూడూర్ గ్రామాలకు చెందిన పెందింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందజేశారు. తన సంపాదనలో కొంత భాగాన్ని పేద కుటుంబాలను చేయూత అందిస్తున్నట్లు గంగాధర్ చెప్పారు.

◆ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అన్నప్రాసన చేశారు. బుధవారం కౌడిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు ఫరీద, సుమిత్ర పిల్లలకు కేంద్రంలోని బాలాంమృతంతో వండి అన్నప్రాసన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రక్తహీనతను నివారించుకోవాలని సూచించారు.

◆ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలి



రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో మన ఊరు – మన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, జయంతి, రాజు, తదితరలుఉ పాల్గొన్నారు.

గిరిజన తండాలో తాగునీరు పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంఘాయిపేట గిరిజన తండాలో తాగునీటి ఎద్దడిపై బుధవారం సాక్షి దినపత్రికలో తండాకు తాగునీటి ఇక్కట్లు అన్న వార్త ప్రచురితమైన విషయం విధితమే. దీంతో స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరత్నం బుధవారం తండాను సందర్శించి సిబ్బందితో కలిసి మరో బోరు ద్వారా తాగునీటిని అందించే ఏర్పాట్లను పునరుద్ధరించారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా



ధర్నా పత్రం విడుదల చేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: దివ్యాంగులకు ఫింఛన్ రూ.6వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు బాల్‌రాజ్ తెలిపారు. అలాగే జీఓ నెంబర్ 34ను రాష్ట్రమంతా అమలు చేయాలన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికై ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాండు, నాయకులు మాణిక్యం, దుర్గ, సిద్దిరాంలు, అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజిభూషన్ చరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. మండలంలోని శభాష్‌పల్లిలోని సుగుణ ఫ్రూడ్స్ పరిశ్రమకు సంబంధించిన కార్మికులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేధింపులకు పాల్పడిన ఎంపీపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతున్న కేంద్రం ప్రభుత్వం వారికి సంబంధించిన ఎంపీ మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, ఔరంగాబాద్, అవుసలపల్లి ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేయబడుతుందని ఏడీఈ మోహన్ బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని కావున అందరూ సహకరించాలని కోరారు.



మనోహరాబాద్(తూప్రాన్): మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



కౌడిపల్లి మినీట్యాంక్‌బండ్ వద్ద..

చెరువుల పండగ ఘనంగా నిర్వహిస్తాం

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో చెరువుల పండగను ఘనంగా నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, అధికారులతో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడారు. కట్టపై వేయి మందికి సామూహిక భోజనాలు ఏర్పాటు చేస్తామని, లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా పనులను మున్సిపల్ సిబ్బందికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనివాస్, మహిళా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న చెరువుల పండగకు మండలంలోని చెరువుల వద్ద అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామం నుంచి ప్రధాన చెరువుల వద్దకు బోనాలు, ర్యాలీలు, చెరువు కట్టలపై సహపంక్తి భోజనాలకు అవసరమైన అన్ని చర్యలను అధికారులు చేపడుతున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని మినీట్యాంక్ బండ్ వద్ద నిర్వహించే ఊరూర చెరువుల పండగ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీపీ రాజానాయక్, మండల రైతుంబంధు అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్ పరిశీలించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ఈనెల 8న ఊరూర చెరువుల పండగను నిర్వహించనుండగా ఏర్పాట్లు చేశారు. కట్టపై మత్స్యకారులు చలువ పందిరి, బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించడం ప్రజలకు విందు భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, గ్రామస్తులు సత్యనారాయణ, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): చెరువుల పండగలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గురువారం అన్ని గ్రామాల్లోని చెరువుల పండగలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో సర్పంచ్ నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, భిక్షపతి, నరేష్ తదితరులు ఉన్నారు.




రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



కొల్చారం(నర్సాపూర్): సంగాయిపేట పెద్ద చెరువు కట్టను చదును చేస్తున్న దృశ్యం

పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం



హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ కార్యాలయ సిబ్బంది

నర్సాపూర్: ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి వచ్చిన పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఎంఈఓ బుచ్చానాయక్ చెప్పారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది పలు పాఠశాలల హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కాగా మండలానికి 48,500 పాఠ్య పుస్తకాలు కావాల్సి ఉండగా 24,508 పుస్తకాలు వచ్చాయని, వాటిని పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. బుధవారం 18,560 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. మిగిలిన పుస్తకాలు రోజు పంపిణీ చేస్తామని, ఇప్పటికే అన్ని పాఠశాలలకు సమాచారం ఇచ్చినట్లు బుచ్చానాయక్ చెప్పారు.